ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం
వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXV/01/2024**

## రాష్ట్ర రైతాంగానికి
## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 03.01.2024 (బుధవారం) నుండి 07.01.2024 (శనివారం) వరకు**

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)
భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 13 నుండి 18 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులు వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 26 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 11 నుండి 21 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**హెచ్చరిక:**

**ఈరోజు (02.01.2024 నుండి 03.01.2024 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలలో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు నెలకొనే అవకాశం ఉంది.**

**<u>వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు</u>**

- ప్రస్తుత పొగమంచు వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గితెగులు, ప్రత్తిలో గులాబి రంగు పురుగు, వ్యవసాయ పంటలు, కూరగాయ పంటలు మరియు పండ్ల తోటలలో పెనుబంక మరియు బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం.
- ప్రస్తుత పొగమంచు వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఉధృతి పెరుగుటకు బాగా అనుకూలం, కావున రైతులు ప్రస్తుత ప్రత్తి పంటను తీసివేసి రాబోయే పంటలో పురుగు ఉధృతిని తగ్గించుకోవటానికి అవకాశం ఉంటుంది.
- డిసెంబర్ నెలలో ప్రత్తి పంటను తీసివేసి నీటి వసతి ఉన్న చోట రెండవ పంటగా నువ్వులు, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న లేదా కూరగాయ లాంటి పంటలను సాగు చేయాలి.
- ష్రెడ్డర్ పరికరాన్ని ఉపయోగించి ప్రత్తి మోదులను చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోతాయి.
- వరి యంత్రాలతో కోసేటప్పుడు వరి కొయ్యలు సాధ్యమైనంత వరకు నేలకు దగ్గరగా ఉండే విధంగా కోసుకోవాలి.
- వరి కోసిన తరువాత వరి దుబ్బలను కాల్చకుండా మల్చర్ ను (అందుబాటులో ఉన్న ప్రాంతాలలో) ఉపయోగించి చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోయి పరియావరణానికి నష్టం కలుగకుండా ఉంటుంది.

వరి

- **గడిచిన వారంరోజులలో పొగమంచు వాతావరణ పరిస్థితుల వలన వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు 0.5 గ్రా. ట్రైసైక్లాజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రొథైయోలిన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **పొలంలో మరియు పొలంగట్లపైన ఉండే గడ్డిజాతి కలుపు మొక్కలు అగ్గి తెగులు వ్యాప్తి చేస్తాయి. కావున పొలం గట్లను కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.**
- **ఒకే వరి పంట పండించే భూముల్లో ప్రతి మూడు పైర్లకు ఒకసారి లేనిచో ప్రతి యాసంగిలో ఆఖరి దుమ్ములో ఎకరాకు 20కిలోల జింకు సల్ఫేట్ వేయాలి.**
- **డిసెంబర్ 15వ తేదీ తరువాత నారుపోసుకున్నట్లయితే వరి గంజ గట్టిపడే దశలో అధిక ఉష్ణోగ్రతల వల్ల సన్నగింజ రకాలలో పగుళ్ళు ఏర్పడి నూక శాతం అధికంగా ఉంటుంది. కావున రైతులు ఏప్రిల్ మొదటి వారం వరకు వరి కోతలు పూర్తి అయ్యేలా చూసుకోవాలి.**
- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు చాలా ప్రాంతాలలో 15డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. యాసంగిలో చలి ప్రభావం నుండి నారు మడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు మరియు ఎరుపు రంగులోకి మారి కొన్నిసార్లు నారు చనిపోవటం వంటి వాటిపై రైతులు చేపట్టవలసిన రక్షణ చర్యలు:
  - నారుమళ్ళపై ఇనుప చువ్వలు లేదా వెదురు కర్రలతో ఊతమిచ్చిపైన పలుచని పాలిథీన్ షీట్ లేదా ఖాళీ యూరియా బస్తాలతో తయారు చేసిన పట్టాలతో సాయంత్రం పూట కప్పి వుంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి.
  - రాత్రి వేళల్లో నారుమడిలో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామున తీసివేసి కొత్తనీరు పెట్టాలి.
  - 10-12 రోజుల దశలో నారు ఆరోగ్యంగా పెరగడానికి పైపాటుగా 1 కిలో యూరియాకి 2గ్రా. కార్బండాజిమ్ + మ్యాంకొజేబ్ మిశ్రమ మందును కలిపి వేసుకోవాలి.
  - జింకు లోప లక్షణాలు గమనించినప్పుడు లీటరు నీటికి 2గ్రా. జింకు సల్ఫేట్ మందును పిచికారి చేసుకోవాలి.
- ప్రస్తుత చలి వాతావరణ పరిస్థితులు వరి నారుమళ్ళలో జింక్ దాతువు లభ్యతను తగ్గించును. జింక్ లోప లక్షణాలు గమనించినచో జింక్ లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- వానాకాలం వరి తరువాత మొక్కజొన్న పంటను జీరోటిల్లేజ్ పద్ధతిలో డిసెంబర్ మాసం చివరి వరకు విత్తుకోవచ్చును.

- మొక్కజొన్న పంట పూతదశ 10 రోజుల ముందు నుండి గింజ పాలుపోసుకుని గింజ గట్టి పడే దశ వరకు బెట్టను తట్టుకోలేదు. ఈ సమయంలో పైరు బెట్టకు గురి అయినట్లయితే కాండం కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంటుంది. కాబట్టి తప్పక నీటి తడులు ఇవ్వాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## జొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో జొన్నలో పేనుబంక ఆశించే అవకాశం ఉంది. నివారణకు మిథైల్ డెమటాన్ లేదా డైమిథోయేట్ లేదా మలాథియాన్ 5% 2 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- జోన్నలో కత్తెర పురుగు నివారణకు, 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.4గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- జొన్నలో కాండం తొలుచు పురుగు నివారణకు, పంట విత్తిన 30-35 రోజుల దశలో ఎకరాకు 4 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను కాండము సుడులలో వేయాలి.

## కంది

- పంట పిందె నుండి కోత దశలో ఉన్నది.
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
  - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
  - ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో మారుక మచ్చల పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- పంట పూత దశ నుండి కాయ అబివృద్ధి దశలో ఉన్నది.
- మొగ్గ దశలో ఉన్న ఆలస్యంగా విత్తిన యాసంగి పెసర మరియు మిను పంటలకు తేలిక పాటి తడి ఇచ్చినచో సమంగా పూతకు వచ్చి పిందె బాగా నిలుస్తుంది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1గ్రా. కార్బండాజిమ్ లేదా 1గ్రా. థయోఫానేట్ మిథైల్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పెసర మరియు మినుము పంటలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు
    - పొలంనుండి గుడ్ల సముదాయాన్ని ఎరిపేయాలి.
    - జల్లెడగా ఉన్న పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి నాశనం చేయాలి.
    - నివారణకు 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 1.6మి.లీ. మోనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## శనగ

- పంట శాకీయ దశ నుండి పూత దశలో ఉన్నది.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయడంతో పాటు పైపాటుగా 13-0-45@5గ్రా. పోషకాలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- యాసంగిలో విత్తిన శనగ పంటకు 35-40 రోజులకు మరియు 55-65 రోజులకు తేలికపాటి నీటి తడి ఇచ్చినచో దిగుబడులు పెరుగుతాయి.
- భూమిలో తేమ తగ్గినప్పుడు లేదా బెట్ట పరిస్థితులలో పంట పూత మరియు కాయ దశలో రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ తెగులు గమనించడమైనది. నివారణకు, అవకాశం ఉన్న చోట తేలికపాటి తడి ఇవ్వవలెను.
- శనగలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
    - శనగపచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.

- శనగపచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
- పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
- ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వేరుశనగ

- పంట శాకీయ దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్నది.
- 45రోజుల దశలో ఉన్న పంటలో ఎకరానికి 200 కిలోల జిప్సం వేసి మొదళ్ళ దగ్గరకు మట్టిని ఎగద్రోయాలి. దీని వలన తాలు కాయాలి నివారించడమే కాకుండా గింజలలో నూనె శాతం పెరుగుతుంది.
- పూతదశలో ఉన్న వేరుశనగ పంటలో శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,
  - 5శాతం వేపగింజల కషాయాన్ని పురుగులు చిన్నదశలో ఉన్నప్పుడు పిచికారి చేయాలి.
  - ఎదిగిన లార్వా నివారించుటకు 2మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 0.5గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో తుప్పు తెగులు గమనించడమైనది. నివారణకు 2గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 2గ్రా. మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో కాయ అభివృద్ధి దశలో ఆలస్యంగా వచ్చే టిక్కా అకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 1 మీ. లి. టేబుకోనజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2గ్రా. కార్బండజిమ్ + మాంకోజేబ్ మిశ్రమ మందును లీటరు నేటికి కలిపి మొక్కల మొదళ్ళ దెగ్గర నేలను తడిచేటట్లు పిచికారి చేయాలి.
- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,
  - జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.
  - ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.
  - పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.
  - ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కుసుమ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నవంబర్ మాసంలో విత్తుకున్న శాకీయ దశలో ఉన్న కుసుమ పంటలో పెనుబంక ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2మి.లీ. డైమిథోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రొద్దుతిరుగుడు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రొద్దుతిరుగుడు పంటలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,
  - పొలంనుండి గుడ్ల సముదాయాన్ని ఎరిపేయాలి.
  - జల్లెడగా ఉన్న పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి నాశనం చేయాలి.
  - 1 మి.లీ. నోవల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మిరప

- పంట పూత, కాయ ఏర్పడే దశ మరియు కాయ కోసే దశలో ఉన్నది.
- **గడిచిన వారంరోజులలో పొగమంచు వాతావరణ పరిస్థితుల వలన మిరపలో బూడిద తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 1మి.లీ. అజాక్సిస్ట్రోబిన్ లేదా 2.5గ్రా. టేబుకొనజోల్ + గంధకము లేదా 1.5గ్రా. కార్బండజిమ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- మిరపలో కాయకుళ్ళు మరియు కొమ్మ ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 0.75మి.లీ. నోవల్యూరాన్ లేదా 0.25మి.లీ. స్పైనోసాడ్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు, 0.5 మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఏట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమిథాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత) తెగులు గమనించడమైనది. నివారణకు

- వ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి
- పొలం లో కలుపు మొక్కలను నివారించాలి.
- పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
- నివారణకు 1.5 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ లేదా 1.0 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ + ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వంగ

- ప్రస్తుత వాతావరణ ప్రరిస్థితులు శాకీయ దశలో ఉన్న వంగలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

టమాట

- టమాటలో సూది పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాటలో పచ్చదోమ మరియు తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 2.0మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

బెండ

- బెండలో తెల్లదోమ నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

తీగజాతి కూరగాయలు

- తీగజాతి కూరగాయల పంటలలో పండు ఈగ గమనించడమైనది. నివారణకు 2మి.లీ. మలాథియాన్ లేదా 2మి.లీ ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

చెరకు

- డిసెంబర్ మాసం చెరకు నాటుటకు అనుకూలం. దీనికొరకు నేలను లోతుదుక్కి చేసుకోవాలి.

పసుపు

- పంట దుంప అభివృద్ధి దశలో ఉంది.
- పసుపులో దుంప, వేరుకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ మందును మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- దుంప తొలుచు ఈగ ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఎకరాకు 100కిలోల వేప పిండిని మొక్కల మధ్య వేయాలి.

## మరియు నిమ్మ

- బత్తాయిలో బంక తెగులు గమనించడమైనది. నివారణకు.
  - బంక కారి కుళ్ళిన బెరడును పూర్తిగా గోకి బార్డోపేస్టు లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ పేస్టు లేదా మెటలాక్సిల్ పేస్టు చెట్లకు పూయాలి.
  - కొమ్మలపై వచ్చే బంక తెగులు నివారణకు 1గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
  - కాయలు ఉన్న తోటకు రెండు రింగుల పద్దతి లేదా డ్రిప్ పద్దతిలో నీరు కట్టడం మంచిది.
- నిమ్మలో పల్లాకు తెగులు గమనించడమైనది. న్వారణకు 5గ్రా. జింక్ సల్ఫేట్ + 2గ్రా. మాంగనీస్ సల్ఫేట్ + 2గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ + 2గ్రా. ఫెర్రాస్ సల్ఫేట్ + 1గ్రా. బోరాక్స్ + 6గ్రా. క్యాల్షియం లేదా సున్నం + 10గ్రా. యూరియా మిశ్రమాన్ని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మామిడి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో తేనెమంచు పురుగు మరియు బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.3గ్రా. డైనోటేఫురాన్ + 1గ్రా. కార్బండజిమ్ + 2.5 మి.లీ. వేపనూనె లేదా 0.5 గ్రా. థయోమిథాక్సామ్ + 2 మి.లీ. హెక్సాకొనజోల్ + 2.5 మి.లీ వేప నూనె మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXV/01/2024

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 03.01.2024(Wednesday) TO 07.01.2024 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 27ºC to 32ºC and 13ºC to 18ºC respectively.

## Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, dry weather may prevail over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 26ºC to 32ºC and 11ºC to 21ºC respectively.

## Warning:

Today (from 1300 hrs of 02.01.2024 to 0830 hrs of 03.01.2024) Foggy conditions very likely to prevail at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Warangal, Hanumakonda, Jangaon, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak districts of Telangana during morning hours.

# Weather based Agromet Advisories

- Prevailing foggy conditions are congenial for the incidence of Blast in Rice, Pink bollworm in Cotton, Aphids and Powdery Mildew in field crops, vegetables and orchards.
- Prevailing foggy conditions aggravate the incidence of Pink bollworm. So, farmers advised to remove the cotton to reduce the carry over effect for the next *kharif* season.
- Advised to remove the cotton crop in the month of December and take up the sowing of either Sesamum or Sunflower or Maize or Vegetable under assured irrigation.
- Make the cotton stalks into small pieces by using cotton Shredder.
- While harvesting the paddy with harvesters, leaving the stubbles very close to the ground as much as possible.
- Don't burn the paddy stubbles. Use the mulcher to make small pieces as they are readily decomposed without polluting the environment.

## Rice

- **Prevailing foggy weather conditions for the last one week is congenial for incidence of Blast disease in rice nurseries. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.5 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.**
- **Keep the bund and field clean from the grassy weeds as they act as the alternate hosts of the Blast disease.**
- Recommended to apply 20 kg of Zinc Sulphate per acre rice mono cropping area either after every three season of Rice or during Yasangi (Rabi).
- Nursery raising beyond December 15$^{th}$ resulted in less head rice recovery as the crop experienced high temperatures at grain hardening stage in fine grain varieties.
- Most of the places in the State experienced less than 15ºC. Prevailing low temperatures may cause cold injury in rice nurseries. To overcome cold injury and for better nursery growth, adopt the following measures.
    - Cover the nursery beds with polythene sheets or empty urea bags erected with iron rods or bamboo sticks during night and remove in the morning.
    - For better nursery growth, apply 1 kg urea along with Carbendazim + Mancozeb @ 2 g at 10-12 days after sowing.
    - Irrigate the nursery bed every day in the evening and let out the water in the morning.
    - To control Zinc deficiency spray Zinc Sulphate @ 2 g per liter of water.
- Prevailing weather conditions (low night temperatures) are congenial for the deficiency of Zinc in rice nursery. To correct the Zinc deficiency, spray Zinc Sulphate @ 2 g per liter of water.

## Maize

- Zero Tillage Maize sowing can be taken up to December month.

- Maize is very sensitive to moisture stress from 10 days before flowering to grain hardening stage. If the crop subjected to moisture stress at this stage, may resulted in stem rot and advise to go for light irrigation.
- Incidence of Fall Army Worm is observed in maize.
  - To control spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
  - Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.

## Sorghum

- The Prevailing weather conditions are favorable for Aphids in sorghum. Spray Methyl Demeton or Dimethoate or Malathion 5% @ 2 ml per liter of water.
- Incidence of Fall Army Worm is noticed in Sorghum vegetative stage. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water.
- Incidence of Stem Borer is noticed in Sorghum. To control apply 4 kg of Carbofuran 3G granules in whorls of the plants.

## Redgram

- Crop is from pod formation to physiological maturity stage.
- To control Helicoverpa in Redgram, adopt the following measures
  - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
  - Arrange 4 pheromone traps per acre to monitor the pest
  - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae
  - At initial stages advised to spray Acephate @ 1.5 g or Quinalphos @ 2 ml per liter of water.
- Incidence of Maruca is noticed in late sown redgram. To control, Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.

## Greengram and Blackgram

- Crop is from flowering to pod development stage
- In late sown crop, give light irrigation to get uniform flowering at flower initiation stage.
- **Prevailing low temperature conditions are congenial or the incidence of Powdery Mildew is noticed. To control, spray Wettable Sulphur @ 3 g or Carbendazim @ 1g or Thiophanate Methyl @ 1 g per liter of water twice at 10-15 days interval.**
- Prevailing weather conditions are congenial for the incidence of Sucking Pests in Greengram and Blackgram. To control, spray Fipronil @ 2 ml or Acephate @ 1.5g per liter of water.
- Incidence of Spodoptera is noticed in Greengram and Blackgram. To control adopt the following measures
  - Collect and destroy the egg masses
  - Collect larvae along with the leaves and destroy
  - Spray Chlorpyriphos @ 2.5 ml or Monocrotophos @ 1.6ml per liter of water.

## Bengalgram

- Crop is from vegetative to flowering stage.
- **Prevailing weather conditions are congenial for the incidence of Wilt in Bengalgram. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3g per liter of water and spraying of 13-0-45 @ 5g per liter of water.**
- Advise to give light irrigation at 35-40 and 55-65 days after sowing to increase the yield.
- Incidence of Rizoctonia root rot may observe under moisture stress conditions. In some places incidence was noticed. To control give light irrigation if water is available.

- To control Helicoverpa in Bengalgram at pod formation stage, adopt the following measures
  - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
  - Arrange 4 pheromone traps per acre to monitor the pest
  - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae
  - At initial stages advised to spray Acephate @ 1.5 g or Quinalphos @ 2 ml per liter of water.

## Groundnut

- Crop is from vegetative to pod development stage.
- Advise to apply 200kg Gypsum per acre at 45 days after sowing to reduce the pops and increase the oil synthesis.
- Incidence of Helicoverpa is noticed in Groundnut at flowering stage. To control,
  - Spray Neem oil @ 5ml per liter of water for first instar larvae
  - Spray Quinalphos @ 2 ml or Emamectin Benzoate @ 0.5g per liter of water for second and third instar larvae.
- Incidence of Rust is noticed in Groundnut. To control, spray Chlorothalonil @ 2 g or Mancozeb @ 2g per liter of water.
- Incidence of late Tikka Leaf Spot disease is noticed in Groundnut at pod formation stage. To control, spray Chlorothalonil @ 2 g or Tebuconazole @ 1ml per liter of water.
- Incidence of Collar Rot disease is noticed in Groundnut. To control, soil drench with Carbendazim + Mancozeb @ 2g per liter of water around the affected plants.
- Incidence of Spodoptera is noticed in Groundnut. To control,
  - Collect and destroy the affected leaves
  - Arrange 10-15 bird perches per acre
  - Spray 5% Neem oil to control early instar larvae.
  - In severe incidence spray Novaluron @ 1ml or Flubendiamide @ 0.2 ml per liter of water.

## Safflower

- **Prevailing weather conditions are congenial for the incidence of Aphids in November sown crop (vegetative stage). To control spray Dimethoate @ 2 ml per liter of water.**

## Sunflower

- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in sunflower. To control,
  - Collect and destroy the egg masses
  - Collect larvae along with the leaves and destroy
  - Spray Novaluron @ 1ml per liter of water.

## Chilli

- Crop is from flowering, fruit formation and picking stage.
- **Prevailing foggy weather conditions for the last one week is congenial for the incidence of Powdery Mildew in chillies. To control, spray Wettable Sulphur @ 3 g or Azoxystrobin @ 1 ml or Tebuconazole + Sulphur @ 2.5 g or Carbendazim + Mancozeb @ 1.5 g per liter of water.**
- Prevailing foggy conditions are congenial for the incidence of Fruit Rot, Twig Blight and Wilt in Chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.
- Incidence of Spodoptera is noticed in Chillies. To control, spray Novaluron @ 0.75ml or Spinosad @ 0.25 ml or Flubendiamide @ 0.2 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Incidence of Helicoverpa is noticed in chillies. To control, spray Flubendiamide + Thiacloprid @ 0.5 ml or Emamectin Benzoate + Fipronil @ 1.2 ml per liter of water.
- Incidence of Thrips is noticed in chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.
- Incidence of Coneophora stem rot is noticed in Chillies. To control, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.

- Incidence of Gemini virus is noticed in chillies. To control
  - Advised to uproot the affected plants.
  - Advised to remove the weeds in and around the fields.
  - Arrange yellow sticky traps 8-10 per acre.
  - Advised to spray Pyriproxyfen @ 1.5 ml or Pyriproxyfen + Fenpropathrin @ 1.0 ml per liter of water.

## Brinjal

- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in vegetative stage of Brinjal. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- To control shoot and fruit borer install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

## Tomato

- Incidence of Pin Worm is noticed in Tomato. To control, spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Incidence of Jassids and Thrips is noticed in Tomato. To control, spray Fipronil @ 2ml or Acephate @ 1.5 g per liter of water.

## Bhendi

- To control white fly in Bhendi, spray Monocrotophos @ 1.6 ml or Acephate @ 1.5 g per liter of water otherwise they will spread the Yellow Vein Mosaic Virus.

## Cucurbits

- Incidence of fruit fly is noticed in Cucurbits. To control, spray Malathion @ 2ml or Profenophos @ 2ml per liter of water.

## Sugarcane

- Present weather conditions are favorable to initiate the sowing of the sugarcane. Advised to go for deep ploughing to take up the sowings.

## Turmeric

- Crop is at Rhizome development stage.
- Incidence of Rhizome Rot disease is noticed in Turmeric. To control, soil drench with Captan @ 2g or Copper Oxy Chloride @ 3 g per liter of water.
- As a prevent measure, to control Rhizome Fly apply 100 kg of Neem Cake powder per acre in between the rows.

## Citrus / Sweet Orange

- Incidence of Gummosis is noticed in Sweet Orange. To control,
  - Scrape the affected bark of the trunk and apply Bordeaux paste or Copper-Oxy-Chloride paste or Metalaxyl paste on affected bark.
  - To control the Gummosis on branches or twigs spray Carbendazim @ 1g per liter of water twice at 15 days interval.
  - Irrigate the orchard in double ring method or drip method
- Incidence of Micronutrient Deficiency is noticed in Citrus. To correct spray mixture of Zinc Sulphate @ 5g + Manganese Sulphate @ 2g + Magnesium Sulphate @ 2g + Ferrous Sulphate @ 2g + Borax @ 1g + Calcium/Lime @ 6g + Urea @ 10g per liter of water.

## Mango

- Prevailing weather conditions are congenial for the incidence of Hoppers and Powdery Mildew in Mango. To control, spray Dinotefuron @ 0.3g + Carbendazim @ 1g + Neem Oil @ 2.5ml or Thiomethoxim @ 0.5g + Hexaconazole @ 2 ml + Neem Oil @ 2.5 ml per liter of water.

Principal Scientist (Agro) & Head
Agro Climate Research Centre (ACRC),
PJTSAU, Rajendranagar, Hyd-30.